రక్తదాన శిబిరం..

దుండిగల్, జూన్ 17: మల్కాజిగిరి శాసన సభ్యులు, ఎంఎల్ఆర్ విద్యా సంస్థల వ్యవస్థాపక కార్యదర్శి మర్రి రాజశేఖర్‌రెడ్డి జన్మదిన వేడుకలు సోమవారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఎంఎల్ఆర్ఐటీ కళాశాల ఎన్ఎస్ఎస్ విద్యార్థుల ఆధ్వర్యంలో స్థానిక అరుంధతి వైద్యశాలలో రక్తదానం శిబిరం నిర్వహించగా సుమారు 100 మంది విద్యార్థులు రక్తదానం చేశారు. కళాశాల చైర్మన్ మర్రి లక్ష్మణ్ రెడ్డి, ప్రిన్సిపాల్ డా. శ్రీనివాస్‌రావు, అరుంధతి వైద్యశాల డీన్ డా.కె.ఉదయ్‌కుమార్,బాలాజీ, తదితరులు శిబిరాన్ని ప్రారంభించారు. అంతకుముందు ఎన్ఎస్ఎస్ విద్యార్థుల ఆధ్వర్యంలో చిన్నారులకు ఆహారప్యాకెట్లు పంపిణీ చేశారు.

ప్రభుత్వ భూమి కబ్జాకు యత్నం

మల్కాజిగిరి, జూన్ 17: ప్రభుత్వ భూమిని కబ్జా చేయడానికి కొందరు వ్యక్తులు ప్రయత్నం చేస్తున్నట్లు రజక సంఘం సభ్యులు తహసీల్దార్‌కు ఫిర్యాదు చేశారు. సోమవారం మల్కాజిగిరి మండలం గౌతంనగర్ డివిజన్‌లోని అన్నపూర్ణ సొసైటీలోని ప్రభుత్వ భూమిని గుర్తు తెలియని వ్యక్తులు జేసీబీతో కబ్జాకు యత్రించినట్లు గుర్తించిన మల్కాజిగిరి రజక సంక్షేమ సంఘం సభ్యులు తాసీల్దార్‌తో పాటు మల్కాజిగిరి పోలీసులకు ఫిర్యాదు చేశారు. వెంటనే స్పందించిన తహసీల్దార్ ఆర్ఐని అక్కడికి పంపించి పనులను నిలిపివేయించారు. అయితే అధికారులు వెళ్లిన తర్వాత కబ్జాదారులు మళ్లీ పనులు ప్రారంభించారని, వివరాలు అడిగితే దౌర్జనం చేస్తున్నారని రజక సంఘం నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా రజకులకు కేటాయించిన స్థలాన్ని కబ్జా కాకుండా అధికారు కాపాడాలని, కబ్జాకు యత్నిస్తున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు.

త్యాగానికి ప్రతీక బక్రీద్

- ఈద్గాల్లో ముస్లింల ప్రత్యేక ప్రార్థనలు
- పాల్గొన్న ఉప్పల్ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి
- శుభాకాంక్షలు చెప్పిన పలువురు

కాప్రా, జూన్ 17: కాప్రాలో బక్రీద్ పండుగను సోమవారం ముస్లింలు భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. ఈ సందర్భంగా కాప్రాలోని ఈద్గా మైదానం వద్ద ఈద్గాకమిటీ అధ్యక్షులు, ఉప్పల్ బీఆర్ఎస్ మైనార్టీ సెల్ ఇన్‌చార్జి ఎం.కే. బద్రుద్దీన్ ఆధ్వర్యంలో జరిగిన ప్రత్యేక ప్రార్థనల్లో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పాల్గొని సామూహిక ప్రార్థనలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ముస్లింలకు బక్రీద్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ త్యాగం, సహనం, ఐకమత్యానికి ప్రతీకగా బక్రీద్ పండుగ నిలుస్తోందని, ప్రజలందరూ సుఖశాంతులతో జీవించాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. ఉప్పల్ నియోజకవర్గంలో ఎల్లప్పుడూ మతసామరస్యం వెల్లివిరియాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఈద్గాకమిటీ అధ్యక్షుడు ఎంకే బద్రుద్దీన్, బైరి నవీన్‌గౌడ్,ముస్లిం మతపెద్దలు, ముస్లింలు పాల్గొన్నారు.

ఘట్‌కేసర్: ఘట్‌కేసర్,పోచారం మున్సిపాలిటీలు,మండల పరిధిలోని గ్రామాల్లోని ఈద్గాల వద్ద ముస్లింలు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా ప్రజాప్రతినిధులు ముస్లింలకు శుభాకాంక్షలు తెలిపారు.

కీసర: మండలంలోని పలు గ్రామాల్లో బక్రీద్ సందర్భంగాప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. వివిధ పార్టీల నాయకులు ముస్లింలకు బక్రీద్ శుభాకాంక్షలు తెలిపారు.

మల్కాజిగిరి: బక్రీద్ పండుగ సందర్భంగా వెంకటాపురం డివిజన్ ఇందిరానగర్‌లోని ఈద్గా వద్ద మైనార్టీ నాయకుడు సయ్యద్ మోసిన్ ఆధ్వర్యంలో ప్రార్థనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్సై జ్యోతి, తివారి, సాహెబ్ మహ్మద్‌గౌస్, మోజన్ సాబ్, మహ్మద్ నజీర్, ఇక్బాల్, పాషా, మహ్మద్ తాజ్, జావిద్, ఖలీల్, మహ్మద్ మురాద్, జిషాన్, హర్షద్, రఫిక్, అస్లమ్, సాబిర్, ఫైయాజ్, ఫిరోజ్ తదితరులు పాల్గొన్నారు.

కాప్రాలోని ఈద్గాలో ముస్లింలతో కలిసి ప్రార్థనల్లో పాల్గొన్న ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, బద్రుద్దీన్

పోచారం మున్సిపాలిటీ నారపల్లిలో ప్రార్థనల అనంతరం ముస్లింలు

మేడ్చల్ కలెక్టరేట్: నాగారం పరిధిలోని జామామసీదులో ముస్లింల సామూహిక ప్రార్థనలు

మల్కాజిగిరి: ఇందిరానగర్‌లోని ఈద్గా వద్ద ప్రార్థనలు చేస్తున్న మైనార్టీలు

శామీర్‌పేట: తూంకుంట మున్సిపాలిటీలో ముస్లింలకు శుభాకాంక్షలు తెలుపుతున్న పోలీస్ సిబ్బంది

జవహర్‌నగర్ : ఈద్గాలో ప్రార్థనలు చేస్తున్న ముస్లింలు



ఘట్‌కేసర్‌లో ముస్లింలను కలిసి బక్రీద్ శుభాకాంక్షలు తెలియజేస్తున్న కాంగ్రెస్ నాయకుడు ముత్యాలుయాదవ్, తదితరులు

మౌలిక వసతులు కల్పిస్తాం : ఎమ్మెల్యే

రామంతాపూర్ భగాయత్ కాలనీలో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డికి సమస్యలు విన్నవిస్తున్న మహిళలు

రామంతాపూర్, జూన్ 17: రామంతాపూర్ భగాయత్ కాలనీలో ప్రజలకు తాగునీరు, డ్రైనేజీ, రోడ్లు తదితర సౌకర్యాల కల్పనకు కృషి చేస్తానని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. సోమవారం రామంతాపూర్ డివిజన్‌లోని సత్యనగర్, లక్ష్మీకాంత్‌నగర్, శ్రీనగర్ తదితర కాలనీల్లో ఆయన పర్యటించారు. అనంతరం ప్రజా సమస్యలను తెలుసుకున్నారు. స్థానిక ప్రజలు తాగునీరు,డ్రైనేజీ సౌకర్యాలు కల్పించాలని ఎమ్మెల్యే దృష్టికి తెచ్చారు. కాలనీల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరిస్తానన్నారు.

కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు నాగేశ్వర్‌రావు, శంకర్, సూరం శంకర్, మహేందర్ ,సంధ్య, లక్ష్మి, సాగర్, ప్రశాంత్ గౌడ్, శ్రీనివాస్ ,విజయలక్ష్మి, మధు, ప్రవీణ్, సంతోష్, కాలనీ వాసులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

గోశాల, యోగశాలకు స్థలం కేటాయించాలని వినతి

ఎమ్మెల్యే లక్ష్మారెడ్డికి వినతిపత్రం అందజేస్తున్న ప్రతినిధులు

ఉప్పల్, జూన్ 17 : బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ ఆధ్వర్యంలో తపస్య ఫౌండేషన్ ఉప్పల్ ఆచార్య వేదసింధు, బొల్లా విజయ్‌కుమార్‌తో కలిసి సోమవారం ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డిని కలిశారు. ఈ మేరకు గోశాల, యోగశాలకు ప్రభుత్వ స్థలం కేటాయించేలా చూడాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ స్థలం కేటాయింపు కోసం ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్తామని, తనవంతు తోడ్పాటు అందిస్తామన్నారు. కార్యక్రమంలో నాయకులు మహేందర్ జైస్వాల్, పత్తిపాక లక్ష్మణ్, గంగాధర్ మహాజన్, తదితరులు పాల్గొన్నారు.

మహిళలు ఆర్థికంగా ఎదగాలి

ఉచిత కుట్టు శిక్షణ శిబిరాన్ని ప్రారంభిస్తున్న కార్పొరేటర్ శ్రీవాణి

రామంతాపూర్, జూన్ 17: మహిళలు చిన్న పరిశ్రమలు ఏర్పాటు చేసుకొని ఆర్థికంగా ఎదగాలని రామంతాపూర్ డివిజన్ కార్పొరేటర్ బండారు శ్రీవాణి అన్నారు. సోమవారం రామంతాపూర్ డివిజన్‌లో అంబేద్కర్ హాల్‌లో కుట్టు శిక్షణ కేంద్రాన్ని కార్పొరేటర్ ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు జంగయ్య, బి.ఆనంద్, శ్రీనివాస్, నిరంజన్‌గౌడ్, శ్రీనివాస్, అంజయ్య, మల్లికార్జున్, ట్రైనింగ్ టీచర్ శ్రీలత తదితరులు పాల్గొన్నారు.

బైండ్ల కుల సంఘాన్ని ప్రత్యేకంగా గుర్తించాలి

జిల్లా నూతన కమిటీకి నియామకపత్రం అందజేస్తున్న రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్

శామీర్‌పేట, జూన్ 17: ఎస్సీల్లో మాల, మాదిగ ఉపకులాలతో పాటు బైండ్ల కులాన్ని మూడో కులంగా ప్రత్యేకంగా గుర్తించాలని రాష్ట్ర అధ్యక్షుడు ఏపూరి రాంచందర్ అన్నారు. శామీర్‌పేట మండలం అలియాబాద్‌లోని సంగీత్ ఫంక్షన్ హాల్‌లో సోమవారం మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా బైండ్ల కుల సంఘాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం జిల్లా అధ్యక్షుడిగా బైండ్ల రాంచందర్, ఉపాధ్యక్షుడిగా బైండ్ల శంకర్, ప్రధాన కార్యదర్శిగా వెంకటేశ్, సహాయ కార్యదర్శిగా ప్రశాంత్, కోశాధికారిగా నర్సింలును రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకుని నియామక పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు రాములు, ప్రధాన కార్యదర్శి యాదగిరి, కోశాధికారి రామకృష్ణ, సలహాదారులు బైండ్ల కుమార్, సంజీవరావు, నర్సింహ, శ్రీను, సునీల్, రమేశ్, బల్‌నర్సింహ్, వివిధ జిల్లాల అధ్యక్ష, కార్యదర్శులు,సభ్యులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులను సత్వరమే పూర్తిచేయాలి

కుమ్మరిబస్తీలో పనులను పరిశీలిస్తున్న కార్పొరేటర్ రజితారెడ్డి

ఉప్పల్, జూన్ 17: అభివృద్ధి, సంక్షేమానికి తనవంతు తోడ్పాటు అందిస్తున్నామని ఉప్పల్ డివిజన్ కార్పొరేటర్ మందుముల రజితా పరమేశ్వర్‌రెడ్డి అన్నారు. ఉప్పల్ డివిజన్‌లోని పలు ప్రాంతాల్లో జరుగుతున్న అభివృద్ధి పనులను సోమవారం కార్పొరేటర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఉప్పల్ కుమ్మరిబస్తీలో చేపడుతున్న సీసీ రోడ్డు పనులను పరిశీలించి పలు సూచనలు చేశారు. పనుల్లో నాణ్యత పాటించాలని, కాలనీల్లో డ్రైనేజీ సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో శంకరయ్య, కృష్ణ, అండాలు, ప్రభాకర్‌రెడ్డి, రాఘవేందర్, వెంకటేశ్, లక్ష్మణ్, సురేశ్, రాజు, రాజేందర్, బాలకిశోర్, తదితరులు పాల్గొన్నారు.

నేడు కీసరలో గ్రామసభ

కీసర, జూన్ 17: కీసర పంచాయతీ కార్యాలయం వద్ద సోమవారం గ్రామసభను నిర్వహిస్తున్నామని పంచాయతీ కార్యదర్శి గంగన్న తెలిపారు. స్పెషల్ ఆఫీసర్ నందకిశోర్ అధ్యక్షతన ఉపాధిహామీ పథకం కింద గ్రామసభను నిర్వహిస్తున్నామని, అందుకు ఎంపీపీ, జడ్పీటీసీలు, ఎంపీటీసీలు, డ్వాక్రా సంఘాల నేతలు, గ్రామపెద్దలు, గ్రామప్రజలు విచ్చేసి గ్రామసభను విజయవంతం చేయాలని కోరారు.

వైభవంగా శ్రీవారికి చక్రస్నానం



హిమాయత్‌నగర్, జూన్ 17: కలియుగ దైవం వెంకటేశ్వరుడి 19వ వార్షిక బ్రహ్మోత్సవాలు సోమవారం ఘనంగా ముగిసాయి. హిమాయత్‌నగర్‌లోని లిబర్టీ వద్ద గల టీటీడీ శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయంలో స్వామి, అమ్మవార్లకు పల్లకి ఉత్సవంతో పాటు మహాపూర్ణాహుతి, చక్రస్నానం, పుష్పయాగం, ధజ్వారోహనం కార్యక్రమాలు జరిగాయి. ఈనెల 12న ప్రారంభమైన బ్రహ్మోత్సవాలు ప్రత్యేక పూజలతో ముగిశాయి.

వృద్ధురాలు అదృశ్యం

జమాల్ (ఫైల్)

నేరేడ్‌మెట్, జూన్ 17: వృద్ధురాలు అదృశ్యమైన సంఘటన నేరేడ్‌మెట్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. నేరేడ్‌మెట్ పోలీస్‌స్టేషన్ ఇన్‌స్పెక్టర్ సందీప్‌కుమార్ కథనం ప్రకారం.. ఓల్డ్ సఫిల్‌గూడ లక్ష్మీనగర్‌లో జమాల్(92) నివాసం ఉంటుంది. అయితే సోమవారం ఉదయం ఇంటి నుంచి బయటికు వెళ్లింది. సాయంత్రం వరకు ఇంటికి చేరుకోలేదు. కుటుంబసభ్యులు వెతికినా ఆచూకీ లభించలేదు. కుటుంబ సభ్యులు నేరేడ్‌మెట్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

మేడ్చల్‌లో యువకుడు..

శివాన్ను(ఫైల్)

మేడ్చల్, జూన్ 17 : యువకుడు అదృశ్యమైన సంఘటన మేడ్చల్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసుల కథనం ప్రకారం.. ఉత్తర్‌ప్రదేశ్‌కు చెందిన సంగం కుమార్ చౌబీ మేడ్చల్‌లో నివాసం ఉంటూ రవాణా వ్యాపారం చేస్తున్నాడు. ఆయన భార్యతో కలిసి మేడ్చల్‌లో నివాసం ఉంటుండగా కొడుకు శివాన్ను చౌబీ(18) తన సొంత గ్రామంలో ఉండి చదువుకుంటున్నాడు. అయితే ఈనెల 1న మేడ్చల్‌కు తీసుకువచ్చారు. మేడ్చల్‌కు వచ్చిన శివాన్ను ఈనెల 14న సాయంత్రం ఇంట్లో ఎవరికి చెప్పకుండా వెళ్లిపోయాడు. కుటుంబ సభ్యులు శివాన్ను కోసం మేడ్చల్‌లో వెతికారు. సొంత గ్రామానికి వెళ్లి ఉండవచ్చని వాకబు చేశారు. అయినా ఫలితం లేక పోవడంతో సోమవారం పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.

అభివృద్ధి పనుల్లో నాణ్యత పాటించాలి

మియాపూర్:ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని మొగులమ్మ కాలనీలో నిర్మాణంలో ఉన్న యూజీడీ పనులను కార్పొరేటర్ వెంకటేశ్ గౌడ్ సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. యూజీడీ పనులను నాణ్యతతో సకాలంలో పూర్తి చేసి అందుబాటులోకి తీసుకురావాలని కోరారు. పెండింగ్‌లో ఉన్న పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయిస్తామని కార్పొరేటర్ హామీ ఇచ్చారు.

ఘనంగా ఎమ్మెల్యే 'మర్రి' జన్మదినం

మల్కాజిగిరి చౌరస్తాలో కేక్ కట్ చేస్తున్న బీఆర్ఎస్ శ్రేణులు

సికింద్రాబాద్‌లోని స్కందగిరి ఆలయంలో పూజలు నిర్వహించిన మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి దంపతులు

- పాల్గొన్న బీఆర్ఎస్ శ్రేణులు

మల్కాజిగిరి, జూన్ 17: ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి జన్మదినం సందర్భంగా సోమవారం మల్కాజిగిరి చౌరస్తా, అల్వాల్ చౌరస్తా, మౌలాలిలలో బీఆర్ఎస్ నాయకులు కేక్ కట్‌చేసి ఘనంగా సంబురాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి దంపతులు స్కందగిరి ఆలయంలో పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు సునీతరాయు యాదవ్, మీనా ఉపేందర్‌రెడ్డి, సబితాకిశోర్, మురుగేశ్, మాజీ కార్పొరేటర్ జగదీశ్‌గౌడ్, వెంకన్న, పరశురాం రెడ్డి, అంజయ్య, అనిల్‌కిశోర్, రమేశ్, మల్లేశ్ గౌడ్, రాముయాదవ్, ఉపేందర్‌రెడ్డి, హన్మంతరావు, చిన్నయాదవ్, సతీశ్, భాగ్యనంద్, సత్తయ్య, ఉస్మాన్, దినేశ్, ఆదినారాయణ, సంతోష్‌గుప్త, సంతోష్‌నాయుడు, సాయికిరణ్, రాజు, ప్రసాద్, నర్సింగ్‌రావు, శ్రీను, కాశీ, ఉపేందర్, పీఎస్ శ్రీనివాస్, కృష్ణ, గణేశ్, జనార్దన్, సురేశ్, సూరి, బాలకృష్ణ గుప్త, బైరు అనిల్, శ్రీనివాస్, నర్సింగ్, నవీన్‌యాదవ్, ప్రభాకర్, జామ, లడ్డు, లక్ష్మి, వైశాలి, అనురాధ, రజినీ తదితరులు పాల్గొన్నారు.

అల్వాల్ చౌరస్తాలో కేక్ కట్ చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

నివాళి

ఉప్పల్, జూన్ 17: బీరప్పగడ్డకు చెందిన శంకర్, శ్రీనివాస్‌ల మాతృమూర్తి సక్కుబాయి సోమవారం మృతిచెందారు. బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్‌ముదిరాజ్ సక్కుబాయి పార్థివదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబసభ్యులకు ధైర్యం చెప్పారు. పలువురు బీఆర్ఎస్ నేతలు పాల్గొన్నారు.

అపూర్వం.. ఆత్మీయ సమ్మేళనం



ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు, ఉపాధ్యాయులు

చర్లపల్లి, జూన్ 17: చర్లపల్లి డివిజన్ కుషాయిగూడ ప్రభుత్వ పాఠశాలలో సోమవారం పూర్వ విద్యార్థుల ఆత్మీయసమ్మేళనం నిర్వహించారు. మాజీ ప్రిన్సిపాల్ నర్సింహారెడ్డి, ప్రస్తుత ప్రిన్సిపాల్ పాపిరెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా 2007-08 బ్యాచ్‌కు చెందిన విద్యార్థులు ఉపాధ్యాయులతో కలిసి సందడి చేశారు. అనంతరం మాజీ ఉపాధ్యాయులను పూర్వ విద్యార్థులు ఘనంగా సన్మానించి జ్ఞాపికను అందజేశారు.

ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం ..

దుండిగల్, జూన్17: ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామని ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ఎమ్మెల్సీ, మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షుడు శంభీపూర్‌రాజు అన్నారు. శంభీపూర్‌లోని ఆయన కార్యాలయంలో సోమవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన ప్రజలు, పార్టీ కార్యకర్తలు ఎమ్మెల్సీని కలిశారు. ఈ సందర్భంగా తమ, తమ బస్తీలు, కాలనీల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని కోరగా ఎమ్మెల్సీ సానుకూలంగా స్పందించారు. ప్రజల సమస్యలను పరిష్కరించడమే లక్ష్యం గా తాము ఎల్లప్పుడు పనిచేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు బీఆర్ఎస్ కార్యకర్తలు, సంక్షేమ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

వేంకటేశ్వరస్వామికి పూజలు

స్వామి వారికి పూజలు నిర్వహిస్తున్న ఎంపీ ఈటల రాజేందర్

మల్కాజిగిరి, జూన్ 17: అల్వాల్ లోనిశ్రీ పద్మావతి గోదా సమేత శ్రీ ప్రసన్న వేంకటేశ్వరస్వామి ఆలయం షష్టమ వార్షిక బ్రహ్మోత్సవాలు సోమవారం అంగరంగ వైభవంగా జరిగాయి. శ్రీత్రిదండి చిన్నశ్రీమన్నారాయణ రామనుజ జీయర్ స్వామివారి మంగళాశాసనములతో బాలాజీ టెంపుల ట్రస్ట్ ఆధ్వర్యంలో జరుగుతున్న బ్రహ్మోత్సవాల్లో ఎంపీ ఈటల రాజేందర్ పాల్గొని పూజలు చేశారు.

శారదాచంద్రమౌళీశ్వర ఆలయ వార్షికోత్సవం

గోపులకు పూజలు చేస్తున్న భక్తులు

మల్కాజిగిరి, జూన్ 17: మల్కాజిగిరి గీతానగర్‌లోని శ్రీశారదా చంద్రమౌళీశ్వరాలయ వార్షికోత్సవం సోమవారం ఘనంగా జరిగింది. గోపూజ, ప్రత్యేక అభిషేకాలు, హోమం, శవపార్వతుల కల్యాణోత్సవం అత్యంగ వైభవంగా నిర్వహించారు.

పేద విద్యార్థులకు చేయూత..

మాదాపూర్, జూన్ 17: లయన్స్ క్లబ్ ద్వారా పేద విద్యార్థులకు చేయూతగా నిలిచి.. వారికి అండగా నిలుస్తున్నట్లు లయన్స్ క్లబ్ ఆఫ్ హోప్ వ్యవస్థాపక అధ్యక్షుడు కొండా విజయ్‌కుమార్ అన్నారు. చదువు నిమిత్తం ఆఫీస్ బాయ్‌గా విధులు నిర్వహిస్తున్న వారి పిల్లలకు లయన్స్ క్లబ్ ఆఫ్ హోప్ వ్యవస్థాపక అధ్యక్షుడు కొండా విజయ్ కుమార్ రూ. 30 వేల ఆర్థిక సహాయాన్ని సోమవారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ... అయన్స్ క్లబ్ ఆఫ్ హోప్ ద్వారా అనేక మంది కి చేయూతగా నిలిచినట్లు తెలిపారు. ముమ్ముందు సేవలను ముమ్మరం చేసే విధంగా అడుగులు వేస్తున్నట్లు ఆయన తెలిపారు.